సవరించబడిన భాషాంతర వ్యాసం అవును అధ్యక్షా !

(జూన్ 2011 రోజు జారీకాబడిన) మ్యాగజైన్ '' వన్ ఇండియా వన్ పీపుల్ ''లో

ప్రచురించబడినది.

మన భారత రాజ్యాంగ నిర్మాణ పితలు ప్రపంచంలోనే అత్యంత పెద్దదైనా దస్తావేజులలో ఒకటిగా ఉండాలన్న ఉద్దేశ్యములో చాలా కాలము వెచ్చించి రచించినారు. ఇది ప్రజల యొక్క ప్రాథమిక హక్కులను పరిరక్షించు ఒక సాధనము. ప్రభుత్వమునకు సంబందించినంత వరకు ఇది బ్రిటిష్ వ్యవస్థను కొద్దిపాటి మార్పు చేర్పులతో అనుసరించబడినది, రాష్ట్రపతి రాష్ట్ర ముఖ్యుడుగా రాజు స్థానమును కల్పించబడినాడు.

నిస్సందేహంగా ఇది బ్రిటిష్ వారితో కలిగి ఉన్న పరిచయము మరియు మర్యాద చేత వారి విధానమును ఎంచుకోబడినది. ప్రముఖ జూరిస్ట్, లేట్ శ్రీ యం.సి. చాగ్ల, చెప్పినట్లుగా '' ముందు అనుసరించబడిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రాధాన్యత ముఖ్యంగా (1) స్వాతంత్ర్యమునకు ముందుగా మన యొక్క రాష్ట్ర మరియు కేంద్ర శాసనసభల నిర్వహన ఇంచుమించుగా బ్రిటిష్ విధానమును అనుసరించుట వలన మరియు వారి యొక్క వ్యవస్థ అలవాట్లను మరియు సాంప్రదాయములకు అలవాటుగా నడిపించబడినవి మరియు (2) ఎన్నుకోబడిన రాష్ట్రపతి ఒక ముఖ్యకార్యనిర్వాహనాధికారి వలె వ్యవహరిస్తు మనలను గతంలో పరిపాలించిన రాజులు మరియు చక్రవర్తులను పోలినట్లు పరిపాలించుతాడు.

పాలన లోని పరిపాలనా స్థాయిలు పడిపోవుట వలన మరియు ఎల్లపుడు పెరిగిపోతున్న అవినీతి ద్వారా కొత్త స్థాయిలు సూచించబడినవి, కావున మన యొక్క వ్యవస్థ యొక్క నిర్వహణలను పరీక్షించుకొని మరియు ఇతర ప్రపంచములో ప్రాచుర్యం పొందిన అనగా

యు.యస్. ఎ , ఫ్రాన్స్, జర్మనీ మొదలగు ప్రజాస్వామ్యములతో పోల్చిచూసుకోవలసిన అవసరము మనకున్నది.

మనం ముఖ్యంగా మనకున్న పరిచయముతో అమెరికా రాజ్యాంగం నిర్మానకర్తలలో చాలా ఎక్కువ మంది వలస ద్వారా వేరే విధానమును బ్రిటిష్ పౌరులు ఎందు వలన ఎంచుకొనియున్నారు అన్న సంబందిత ప్రశ్నను వేసుకోవలసి ఉంటుంది. యు.యస్ రాజ్యాంగ నిర్మానమునకు ముందుగా అనుసరించబడిన చర్చ ఒక విషయాన్ని మన యొక్క రాజ్యాంగ కర్తలు ఎందుకు విస్మరించినారన్న ముఖ్య విషయమును తెలియజేస్తుంది కాని మనము గత 60 సంవత్సరాలుగా అనుసరించబడిన నిర్వహనను పరిశీలించినట్లయితే మనమెందుకు బ్రిటిష్ విధానమును అనుసరించినాము అన్న విషయాన్ని తీవ్రస్థాయిలో పరిగణలోనికి తీసుకోవలసి ఉంటుంది.

ఒక విధానము ఉద్భవించి కనీసం రెండు నెలలోనే ప్రభుత్వం పడిపోవుట ద్వారా ఇది ఒక ఇబ్బందిగా పరిణమించినది !

బ్రిటిష్ విధానములను పరిశీలించినపుడు, అమెరికా రాజ్యాంగకర్తల మనస్సులో ఒక ప్రచ్ఛన్న భయం ఉండేది అది ఏమనగా ఎక్కువ మొత్తంలో అమెరికా వలసదారులు చాలా వరకు బ్రిటిష్ వారేకావడం, ఆ తర్వాత కాలానుగుణంగా యూరప్ లోని ఇతర వివిధ దేశాలు అనగా ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ, పోర్చుగల్, మొదలగు దేశముల జాతులు కూడా వలసలకు ఆకర్శించబడినాయి. వారి యొక్క జాతీయ గుర్తింపుల నిమిత్తం వారి యొక్క భాషలతో సహా ఈ అన్ని రకాల జాతుల వారి వలస గుంపుల వారు వారి యొక్క వారి వారి స్వతంత్ర రాజకీయ పార్టీల ఆధారముగా వారి యొక్క మూలాలు మరియు వారి యొక్క జాతులు వివిధ రకాల రాజకీయ పార్టీలతో కలిసిపోయి మరియు అట్టి బహుపార్టి ఏర్పాటు

అగుట వలన తద్వారా అసమర్ధ మరియు నిలకడలేని ప్రభుత్వములు వాటి ఇష్టానుసారమైన లక్ష్యాలను సాధించలేక వివిధ రకాల రాజకీయ పార్టీల చేత మోసగించబడివి అందువలన వివిధ వలస గుంపుల వారు వారి వారి యొక్క స్వాతంత్ర్యము కొరకు డిమాండ్ చేసినారు. అందుచేత వారు ఒక కొత్త విధానము ద్వారా ఒక సుస్థిర ప్రభుత్వంను పొందుపరచుకొనుటకు గాను ఒక నిర్ణీత కాలపరిమితి కొరకు ప్రభుత్వ ముఖ్య కార్యనిర్వాహనాధికారిని ప్రజలచేత నేరుగా ఎన్నుకోబడుటకు ప్రాధాన్యతను చూపినారు.

మన యొక్క 60 సంవత్సరముల స్వంత అనుభములో వలన వారిలో భయం ఉద్భవించినది అనడం ఎంత వరకు నిజం. ప్రారంభములో మనము దాదాపుగా ఒక ఏకపార్టీ విధానములో రాష్ట్రాలలో మరియు కేంద్రం చాలా కాలము వరకు పరిపాలన నిర్వహించినాము కాని మనమిప్పుడు ప్రాంతీయ / భాష / కులము ఆధారముగా ఎన్నో రకాల రాజకీయ పార్టీలు చాలా వరకు రాష్ట్రాలలో పుట్టుకొని వచ్చినాయి కావున ఉదాహరనకు మహరాష్ట్రలో శివసేనా, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, తమిళనాడులో ఒకప్పుడు రెండు ప్రస్తుతం మూడు పార్టీలు, జార్ఖండ్ ముక్తి మోర్చా జార్ఖండ్‌లో, పంజాబ్‌లో అకాలిదల్, కాశ్మీరులో నేషనల్ కాన్ఫెరెన్స్ మరియు పిడిపి, అస్సాంలో అస్సాం గణపరిషత్, వెస్ట్ బెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్, మిజోరాంలో ద మిజో నేషనల్ ఫ్రంట్, ఒరిస్సా లో జనతా దళ్, నాగాల్యాండ్‌లో నాగాల్యాండ్ పీపుల్స్ ఫ్రంట్, మణిపూర్ లో మణిపూర్ పీపుల్స్ పార్టీ , మరియు గోవాలో మహరాష్ట్రవాడి గోమంతక్ పార్టీ, అంతేకాకుండా కులతత్వ పార్టీలు అనగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, బహుజన్ సమాజ్ మరియు సమాజ్‌వాది పార్టీ యు.పి లో, మరియు బీహార్‌లో గల రాష్ట్రీయ జనతా దళ్ మొదలగు పార్టీలు కలవు.

పార్టీ పరినామక్రమములో రాష్ట్రపతి వ్యవస్థ యొక్క ప్రభావము:

ఇది వినిపించినట్లుగానే అపరిచితమైనది కాని ఎలాంటి ప్రత్యేక ప్రయత్నం ఇవ్వబడినప్పటికి ప్రభుత్వము విజయవంతంగా నిర్వాహణ నిమిత్తం అమెరికా ప్రజాస్వామ్యంలో ద్విపార్టీ వ్యవస్థకు క్రమంగా కాలానుగుణంగా ఆరోగ్యకరమైన పరినామము ప్రత్యేక ప్రయత్నం చేయబడినప్పటికి అపరిచితముగానే కనిపిస్తుంది. చాలా మంది రాజకీయ పండితులు దీనిని దాని యొక్క వ్యవస్థకు ఆపాధించి మరియు దాని యొక్క క్రియాశీలతలపైన చర్చించుతున్నారు తద్వారా ద్విపార్టీ వ్యవస్థకు ప్రాచుర్యం కల్పిస్తున్నారు. చాలా వరకు ఎలక్టోలర్ కాలేజి ఓట్లు ప్రెసిడెంట్ ఎన్నికకు అవసరముంటుంది మరియు లేదా ఇక్కడ రెండు పార్టీలు బలమైనవి లేనపుడు లేదా ఎన్నికలకు ముందు ఒకే పోలికగల ఆలోచనలు కలిగి ఉన్న పార్టీలు ఐక్యమైకానట్లయితే ఎలక్షన్‌లో ఎలక్టోరల్ మెజారిటీ ఓట్లను సాధించుట అసంభవమే అవుతుంది. యు.యస్ ప్రెజిడెన్సీ ఎలక్షన్ కోసం నిర్వహించబడిన అధ్యాయనము అనుసరించి మొత్తంగా అన్ని ఎలక్టోరల్ ఓట్లుపై ప్రభావము కలిగించుట నిమిత్తం చిన్న చిన్న పార్టీలు ప్రోత్సహించబడలేదు. ఈ విధంగా ఉదాహరణకు 1968 లో జరిగిన యు.యస్. ప్రెసిడెన్సియల్ ఎలక్షన్‌లో యాలబామ రేసిస్ట్ గవర్నర్, జార్జ్ వాలేస్ ను తను ఒక స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకుడు, దాదాపు 13.59 శాతము ప్రజా ఓట్లను సాధించినాడు. అయినప్పటికి ఇది చివరకు మొత్తంగా కనిపించు ఫలితంపై ప్రభావమును చూపించలేదు మరియు అతని పార్టీ త్వరలో కనుమరుగైపోయినది. అదే విధముగా 1980 ప్రెసిడెన్షియల్ ఎలక్షన్‌లో వేరొక బలమైన శక్తిగా ఉద్భవించిన జాన్ యాండర్సన్, ఒక ప్రధాన పార్టీ నుండి విడిపోయి ఒక మూడవ పార్టీగా ఎన్నికలలో పోటిచేసి దాదాపుగా 6.6 శాతము ఓట్లను సాధించినాడు. అయినప్పటికి ఇది కూడా చివరకు మొత్తంగా ఫలితము పైన

ప్రభావం చూపించలేదు మరియు ఫలితంగా ఆ తర్వాత  ఎన్నికలలో యాండర్సన్ తనే ఒక డెమోక్రాటిక్ పార్టీ నామినీగా తన అభ్యర్తిత్వమును ప్రకటించుకొన్నాడు.

కార్టూన్: నేను నీకంటే నిజాయితీగల వ్యక్తిని. నీపైన ఎనిమిది అవినీతి ఆరోపణలు ఉన్నాయి కాని నా మీద ఆరు అవినీతి ఆరోపణలు మాత్రమే ఉన్నాయి.

దీనికి వ్యతిరేకంగా మన వ్యవస్థ చిన్నపార్టీలు లేదా పెద్ద పార్టీలు విడిపోవుటకు శ్రద్దగల వారి పునరుత్పాదనకు  ప్రోత్సహిస్తుంది. ఇది ముఖ్యంగా చిన్న పార్టీలు లేదా ఇంట్రస్ట్ గ్రూపులు లేదా  ప్రాంతీయ పార్టీలు ఒక  ఆధిపత్యంగల పాత్రను పోషించునని అనుభవములోనికి వచ్చినది కావున మరియు జాతీయస్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో ఎప్పుడైతే ఏదైనా  ఒక పార్టీ స్వంతగా మెజారిటీ ఓట్లను సాధించలేనపుడు  ఒక ప్రత్యేకతను కనబరచును. వాటికి  కొన్ని ముఖ్య ఉదాహనములు, తమిళనాడు లో జయలిలిత ఎ ఐ ఎ డి యం కె పార్టీ శ్రీ వాజిపేయి గారి కోలిషన్  ప్రభుత్వంనకు మద్దతు ఇచ్చి అతడు రెండసారి ప్రధానమంత్రిగా కొనసాగుటకు సహకరించినది. మొత్తం హౌజ్ మెంబర్స్ 542 యం.పి లలో 18 మంది అభ్యర్ధులతో (అనగా 3.5% కంటే తక్కువ )లతో ఆమె తన ఆధిపత్యమును కేంద్ర స్థాయిలో చెలాయించగలిగినది మరియు చివరికి ఆ ప్రభుత్వం అంతరించుటకు కారణమైనది. జయలిలిత యొక్క ఎ ఐ ఎ డి యం కె పార్టీ రూ.1.78 లక్షల కోట్ల 2జి  స్కాం లో సంబందం కలిగి ఉన్న ఆరోపణలను ఎదుర్కొని చివరకు  దాదాపు డి యం కె చేత ఓడించబడినది. శ్రీ మన్మోహన్ సింగ్ వ్యక్తిగతంగా ఒక నిజాయితీ గల వ్యక్తిగా మంచిపేరున్నను అతడు కూడా ఒక ప్రేక్షక పాత్ర వహించి  సంకీర్ణ ప్రభుత్వం నిర్వహించుటకు రాజీపడక తప్పలేదు.

రాష్ట్రపతి పాలనలో గల పార్టీలు గల ప్రభుత్వంనకు ఫ్రాన్స్ కూడా ఒక మంచి ఉదాహరణ. వారికి పార్లమెంటరీ పాలనా వ్యవస్థ కలిగిన ప్రభుత్వం కలిగివుండి మన పాలనా విధానము వలె నిలకడలేని ప్రభుత్వములు అనుసరించడుతున్నవి. అక్కడ కూడా నిరంతరముగా పార్టీలు పుట్టుకొని వస్తున్నాయి అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న పార్టీలు విడిపోతున్నాయి. మన దేశంతో పోల్చితే ఆ దేశము పరిమాణములో చాలా చిన్నది కాని 14 పార్టీల వరకు కలిగి ఉండి గత 12 సంవత్సరములలో అనగా 1946 నుండి 1958 వరకు గల కాలములో 26 ప్రభుత్వములు మార్పుచేయబడి పాలించినాయి. 1958 వ సంవత్సరములో రాష్ట్రపతి ప్రభుత్వ విధానములను అనుసరించిన తరువాత పూర్తిగా యు.యస్ విధానము కాదు కాని చాలా వరకు పోలికలు కలిగి ఉండినప్పటికి అంతగా స్థిరమైన పాలనా కానప్పటికి పార్టీల సంఖ్య మాత్రము చాలా వరకు తగ్గిపోయినది. ప్రస్తుతం గల 14 పార్టీలకు బదులు ఒక 4 పార్టీలు మాత్రమే పెద్దపార్టీలు ఏర్పడినవి ఇంకా ఈ నాలుగు పార్టీలు రెండు పార్టీలు లెఫ్ట్ మరియు రైట్ పార్టీలుగా సంకీర్ణం చెందుతూ రెండు ధృవాలు ఏర్పడుతున్నాయి.

రాజకీయ అవినీతి కనిష్టీకరణ.

గత 20 సంవత్సరముల కాలములో పాలనాలో భాగస్వామ్యం ఒక తగులుకొనిపోయిన పార్లమెంటరీ శకమును, అస్థిరమైన ప్రభుత్వములు మరియు రాజకీయ పార్టీలలో నియనబంధనలు లేని సంకీర్ణములను ఏర్పాటు చేసుకొని అనుభవించినాము. ఈ కాలములో దాదాపు 7 వరకు లోక్ సభ ఎన్నికలు అందులో 3 వరకు మధ్యస్థ ఎన్నికలు ఉన్నాయి మరియు 10 మంది ప్రధాన మంత్రులు వివిధ పార్టీల సంకీర్ణముల చేత ఎన్నుకోబడినారు. ఈ విషయములో చాలా వరకు అవినీతి చోటుచేసుకొని ఉంటుంది కావున మంత్రిత్వ శాఖల స్థాయిలో అవినీతి కూడా పెరిగిపోయినది. నిజానికి ఈ సంకీర్ణ

రాజకీయ పార్టీల వలన దేశం దోపిడికి గురవుతుంది ఉదాహరణకు 2జి స్ప్రెక్ట్రం కుంభకోణము ఈ విధమైన ప్రభుత్వం ఇచ్చిన సహకారము వల్లనే జరిగినది. ఈ విధముగా వలన పూర్తిగా దేశ సంస్కృతిని అతిక్రమించినట్లయినది మరియు తద్వారా మొత్తంగా దేశ పరిపాలనా నీతినియమాలకు వ్యతరేకంగా భంగము కలిగినది. సంస్కృతంలో గల ఒక సామెత ' యథా రాజా తథా ప్రజా' ( అనగా రాజు ఎలా ఉంటాడో అలాగే ప్రజలు ఉండగలరు ) అన్న విధముగా అవినీతి ఎంత త్వరగా అధిక స్థాయిలో పెరిగిపోతుందో అదే విధముగా త్వరగా దిగువ స్థాయి సాంఘీక మరియు రాజకీయ జీవితములను కలుషితం చేయగలదు మరియు ఫలితంగా అన్ని శ్రేణులలో మన సమాజములో సాంఘీక మరియు రాజకీయ మూలాధారములు క్షీణించిపోవుట గమనించగలము.

రాష్ట్ర స్థాయిలో గవర్నరులు మరియు కేంద్ర స్థాయిలో రాష్ట్రపతి పరిపాలనా కాలపరిమితి వ్యవధిలో ఆవశ్యకమైన భద్రతను ఏర్పాటుచేయుటకు గాను కార్యానిర్వాహక మరియు శాసనసభలను విడివిడిగా వాటికి హక్కులను కలిగించియుండి యు.యస్ లో ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తు తద్వారా మన దేశంలో ఎక్కువగా అంతటా కనిపించునటువంటి అవినీతి లాంటి వాటిని నియంత్రించబడుతుంది. అన్ని సందర్భములలో ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి మనదేశంలో అసహాయుడు మంత్రులు పాల్పడు అవినీతి కార్యకలాపాలను అడ్డుకోలేకపోతున్నారు దానికి కారణము వారు ఈ యొక్క మంత్రులు లేదా శాసనసభలో సహాయక మంత్రుల యొక్క సహకారము పై ఆధారపడి ఉంటున్నారు. మన యొక్క కాంగ్రెస్ సభ్యుల వలె కానప్పటికి ( అనగా యు.యస్ లో సెనేట్ లేదా లోవర్ హౌజ్ లు) అవినీతి కార్యకలాపాలకు పాల్పడు మంత్రులపై కత్తులు నూరలేరు ఎందు వలన అంటే వారు క్యాబినేట్‌లో భాగస్వాములు కారు మరియు వీరిరువురి మధ్య ఎలాంటి అనుబంధం

ఉండదు. మన యొక్క పాలనా వ్యవస్థలో ఉన్నట్లుగా అనగా ఇక్కడ ప్రభుత్వ పాలనా పార్టీ ఎల్లప్పుడు మిగతా మంత్రిత్వ అపకీర్తులను తన వైపుకు లాక్కొనే ప్రయత్నంలో ఉన్నట్లు కాకుండా ప్రెసెడెంట్ యొక్క స్వంత పార్టీ నుండి వచ్చిన సెనేటర్లకు కూడా ఒక అవినీతి మంత్రిని విశదపరచుటలో ఎలాంటి అసంతృప్తిని కలిగి ఉండరు దీనికి కారణము ఏమిటో అందరికి బాగా తెలిసినదే.

పార్లమెంట్ యొక్క బయటి వారిని మంత్రులుగా ఎంచుకొను విధానము అమెరికాలో మాధిరిగా ఫ్రాన్స్‌లో కూడా అనుసరించబడుతుంది, మరియు మంత్రులు వారి యొక్క శాఖలకు పార్లమెంట్ స్థానాలకు రాజీనామా చేయవలసి ఉంటుంది. జర్మనీ రాజ్యాంగములో కూడా చాన్సిలర్ బండ్‌స్టాగ్ సభ్యుల మెజారిటీ ద్వారా ఎన్నుకోబడినప్పటికి చాన్సిలర్ తన టీమ్ ను బండెస్టాగ్ (ఫెడరల్ పార్లమెంట్ ) బయటి నుండి ఎంచుకొనుటకు అవకాశము కలిపిస్తుంది. జపాన్ లో కూడా ప్రస్తుత రాజ్యాంగము ప్రకారము, డైట్ పార్లమెంట్ అత్యంత శక్తివంతమైనది అయినప్పటికి అక్కడి ప్రధానమంత్రి తన క్యాబినెట్ సభ్యులను సగం వరకు హౌజ్ బయటినుండి ఎన్నుకొనే అవకాశము కలిగి ఉంటాడు.

లోక్‌పాల్ బిల్లు:

42 సంవత్సరముల వరకు కూడా ఫలించనప్పటికి ప్రభుత్వం లోక్ పాల్ బిల్లు పాస్ చేయుటకు ప్రజల నుండి అధిక మొత్తంలో వత్తిడిన కలిగి ఉన్నది ఇందులో బ్యూరోక్రాట్లు మరియు రాజకీయ నాయకుల యొక్క అవినీతి పై విచారణ మరియు చట్టచర్యలను విధించుటకు గాను ఒక స్వతంత్ర వ్యక్తిగత అధికారమును ఇందు గురించి ఏర్పడి ఉంటుంది ఇందులో ప్రధానమంత్రి / ముఖ్యమంత్రి లేదా వేరే ఇతర మంత్రుల జోక్యం ఉండదు. ఆ సమయంలో ఇది ఒక అన్నా హజారే గారి యొక్క నిరాహారదీక్ష తరువాత ఈ

సుఖవంతమైన ఆలోచనను తప్పనిసరిగా ఆహ్వానించబడినది, కావున మనం తప్పనిసరిగా గుర్తుంచుకోవలసినది ఏమనగా లోక్‌పాల్ నియాకం వలన అవినీతిని నిర్మూలించగల ఒక దివ్య ఔషదముగా అనుకోకూడదు. అవినీతిని నిర్మూలన / తగించుటకు గాను ఒక గొప్ప ప్రభావవంతమైన మరియు అనుసరించగల మార్గం ఉన్నతమైన నిజాయితీ పరులను మరియు సమర్థలైన వారిని మాత్రమే ఉన్నతస్థానాలలో అనగా మంత్రిత్వ శాఖలలో నియమించుట ద్వారా ఒక వేళ ఏదైనా ఒక వ్యవస్థను ఏర్పాటుచేయవలెను ఒక వేళ ఎవరైనా అపరాదులు ఉన్నట్లయితే వెలికితీసి శిక్షించవలెను.

ప్రెసిడెన్షియల్ వ్యవస్థ గురించి దురభిప్రాయము:

సాధారణ ప్రజలలో గల ప్రెసిడెన్షియల్ వ్యవస్థ గురించన దురభిప్రాయము ఏమనగా అది ఒక నిరంకుశ పరిపాలనకు దారితీస్తుందని ఉన్నది. ఏ ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థలో వలె పార్లమెంటరీ లేదా ప్రెసిడెన్షియల్ అయినప్పటికి నిరంకుశత్వంనకు దారితీయు మార్గం పొందుపరచబడిన సదుపాయములపై ఆధారముగా మాత్రమే జరుగుతుంది. అతి కొద్ది కాలము 7 సంవత్సరములో ( అనగా 1932 నుండి 1939 వరకు ) జర్మనీలో మూడవ రీన్‌స్టాగ్ కాలములో అనగా (1920 నుండి 1939 వరకు) హిట్లర్ అన్ని రకాల నిరంకుశ శక్తులను అనుసరించి అప్పుడు ఉన్న అన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్యమును మోసగించిబడినది. మన దేశంలో కూడాను పార్లమెంటరీ వ్యవస్థ శ్రీమతి ఇందిరా గాంధి విధించిన ఎమర్జెన్సీ రాష్ట్రపతి పాలనా కాలములో ఇదే నిరంకుశ పాలనను చవిచూసినాము. భారత రాజ్యాంగము యొక్క 42 వ సవరణ ద్వారా నిరంకుశ పరిపాలనకు అతి సారూప్యం గల సవరణను చేయబడి అది నిరంకుశపాలనకు తగ్గరగా ఉండి పార్లమెంట్‌లో ఆర్టికల్ 368 ద్వారా రాజ్యాంగములో కొంత భాగమును మార్పులు చేయగలిగినది సదరు విషయము ఏ

కోర్టులోను ఏ విధానములోను ప్రశ్నించబడలేదు. అదృష్టవశాత్తు సదరు సవరణ జనతా రాజ్యపరిపాలనలో రద్దుచేయబడినది.

కార్యనిర్వాహకుడు, శాసనసభ మరియు చట్టం మూడు ప్రభుత్వం యొక్క ముఖ్యమైన మూడు అవయవాలు. విపులంగా కార్యనిర్వాహకుడు జాతీయస్థాయిలో అనగా ప్రధాన మంత్రి మరియు అతని బృందం మరియు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి మరియు అతని బృందం అని అర్థం. ఒక నిజమైన ప్రజాస్వామిక ప్రెసిడెన్షియల్ వ్యవస్థను కలిగి ఉండుటకు అందుకు గాను నియమనిబందనల నియంత్రణ మరియు సమతుల్యం రెండు మంచి ప్రభావమును కలిగి ఉండి కార్యనిర్వాహకులు మరియు శాసనసభలకు రెండింటికి మధ్యన విడివిడి హక్కులను కల్పించబడి ఉండవలెను. దీనర్థం క్యాబినెట్‌లో శాసనసభ్యులు కార్యానిర్వాహణలో ఒక భాగము అని. యు.యస్. ఎ మరియు ఫ్రాన్స్ ఉన్న రెండు రాజ్యాంగములు కూడా ఈ యొక్క విషయము ఆధారముగానే వేరే ఇతర ప్రెసిడెన్షియల్ వ్యవస్థలతో పోలిస్తే ప్రత్యేకతను కనబర్చును. యు.యస్ కార్యనిర్వాహకవర్గం మరియు శాసనసభల మధ్యగల సమన్వయంతో పరస్పరంగా నియమనిందలను పొందుపరుచుటలో ఒక మంచి ఉదాహరణ. ఒక విధముగా చెప్పాలంటే ప్రెసిడెంట్ తన యొక్క క్యాబినెట్ ను నైపుణ్యతగల వారితో అవకాశము కల్పించబడతాడు, వేరొక్క విధముగా చెప్పాలంటే అందరు క్యాబినెట్ సభ్యుల ఎంపికలో శాసనసభలో (అనగా సెనేట్)లో సంబందిత కమిటీలతో నిర్ధారణను పొందవలసి ఉంటుంది. కాని సెనేట్ కు స్వంతంగా ఈ నియామకాలలో ఎలాంటి శ్రద్ధాసక్తులు కలిగి ఉండదు ఎందుకనగా ఇందులో ఏ ఒక్కరు కూడా సెనేటర్ లేదా లోవర్ హౌజ్ సభ్యుడు ఉండరు కాబట్టి. శాసనసభ తరుపున కాంగ్రెస్ సభ్యులు అనగా లెజిస్లేటర్లు ( అప్పర్ మరియు లోయర్ హౌజ్) అందరికి వారు పార్టీవారు అయినప్పటికి సంబందము

లేకుండా ఏదైనా శాసనసభకు ఓటు వేయుటకు గాను పూర్తిస్థాయి స్వాతంత్రంను కలిగి ఉంటారు మరియు అమెరికా ప్రజాస్వామ్యంలో హివిప్ అనే పదమే లేదు మరియు శక్తివంతమైన కమిటీ వ్యవస్థ ద్వారా అన్ని శాసనసభలు నిష్పక్షపాతంగా మరియు నైపున్యత విధానములో విశ్లేషించబడతాయి.

చాలా మంది ప్రముఖ వ్యక్తులు వివిధమైన జీవనవిధానములు గల వారు అందులో బి.కె.నెహ్రు, నాని పల్కివాలా, జె. ఆర్.డి టాటా మరియు అరున్ శౌరి లాంటి వారు ఈ యొక్క ప్రెసిడన్షియల్ ప్రజాస్వామ్య వ్యవస్థను గట్టిగా సమర్ధించినారు కాని దురదృష్టవశాత్తు ఇందున గురించి ఎలాంటి నిజమైన ప్రయత్నములు చేపట్టబడలేదు.

ఈ ఆర్టికల్‌ను ముగించుతూ, డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ అతని మెమోరాండం టు కానిస్టియెంట్ అసెంబ్లి 1947 ఇప్పటి వరకు ప్రపచితముగా ఉన్నది '' కులాలు మరియు మతముల మధ్య గల తగాదాలచేత భారత రాజ్యాంగములో చాలా రకాల పార్టీలు మరియు గ్రూపులు కుప్పలుగా పుట్టుకొస్తున్నాయి. ఒక వేళ ఇలా జరిగితే ఎలాంటి ఖచ్చితమైన శాసనసభలో ఏ ఒక్క కార్యనిర్వాహకుడు పార్లమెంటరీ వ్యవస్థలో ప్రతికూల ఓటు ద్వారా రాజీనామా చేయడం జరగదు. భారతదేశము కూడా కార్యనిర్వాహకుల అస్థిరత్వమును అనుభవించగలదు. గ్రూపులకు ఒకటిగా ఏర్పడుటకు మరియు తిరిగి క్రమములో ఏర్పడుటకు ఇలా తరచుగా అంతరాల మధ్య జరుగుటకు వాటికి చాలా సులభం మరియు అల్పమైన ప్రయోజనము మరియు ప్రభుత్వమును పడగొట్టుట చాలా సులభం. నిరంతర ప్రభుత్వము పదవినుండి తొలగించివేయబడుట అంటే అరాచకము కంటే తక్కువేమి కాదు. అమెరికా కార్యనిర్వాహన వ్యవస్థ అంటే ప్రజాస్వామ్యం వలె మంచి విధానము మరియు బాధ్యతాయుతమైన ప్రభుత్వము. ''

**జశ్వంత్ బి.మెహ్తా.**

ఈ గ్రంథకర్త ఒక గుర్తింపుపొందిన ఆర్కిటెక్ట్ మరియు ఇంజనీరు, యు.యస్. ఎ లో సివిల్ ఇంజనీరింగ్ నందు మాస్టర్ డిగ్రీని పొందియున్నాడు, ప్రెసిడెన్షియల్ డెమోక్రటీ ఫోరం కన్వీనర్. ఇతడు క్వెస్ట్ ఫర్ డెమోక్రాటిక్ అల్టర్నేటివ్, ఎలెక్టోరల్ రిఫార్మ్స్ మొదలగు పుస్తకములను రచించినారు. భారతదేశములోని ఇతర గ్రహణశక్తిగల మేధావుల వలె ప్రస్తుతం కలిగి ఉన్న రాజకీయ వ్యవస్థకు ముగ్దుడవలేదు ఎందు వలన అనగా అసంతృప్తికరమైన మరియు దుర్భరమైన నిర్వాహణ గత నాలుగు దశాబ్దాలలో ఒకే విధమైన పారంపర్యంగా కలిగి ఉంటుంది కావున. ఈ యొక్క భ్రమరాహిత్యం చేత మాత్రమే ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు గల కారణములపై వివిధ రకాల నైపుణ్యత ఆధారముచేత ఒక లోతైనా అధ్యాయనము నిర్వహించడం జరిగినది.

-------------------

1 ( లేట్ శ్రీ చిమన్‌బాయి మెహ్తా, ఒక వెటరన్ రాజకీయవేత్త మరియు గతంలో యూనియన్ క్యాబినెట్ మినిస్టర్ చేత పొందుపరచబడిన నోట్స్ ప్రకారము )

ప్రశ్న. ప్రస్తుత ఉన్న పార్లమెంటరీ వ్యవస్థలో అవసరమైన ప్రెసిడెన్షియల్ ప్రభుత్వ వ్యవస్థ నుండి మార్పులను తీసుకురావడం ఎలా సాధ్యము ?

జవాబు: ప్రస్తుతం ప్రతిపాదించబడి అనుసరించబడుతున్న అల్టర్నేటివ్ సిస్టం ప్రస్తుతం అమలులోవున్న రాజ్యాంగ నిర్మాణములో గణనీయమైన మార్పులను తీసుకురాగలదు. గ్రంథకర్త యొక్క అభిప్రాయము ప్రకారము క్యాటగిరీ రెండు క్రింద ఆర్టికల్ 368 సవరణ అనుసరించి ఎలాంటి మార్పులు చేర్పులు ప్రమేయం లేనందున రాజ్యాంగ నిర్మాణముపై

ప్రాథమిక హక్కులు మరియు జుడిషియరీ స్వతంత్ర్యములకు గ్యారంటీ లేనందున పార్లమెంట్ సభ్యుల రెండింట మూడోవంతు మెజారిటీ అవసరముంటుంది.

అనుసరించబడిన చర్య కార్యాచరణలో ఒకే విధమైన వ్యక్తిత్వములు కలిగినవారు ఉండి వారు ప్రస్తుతం కలిగిన చరిత్రను అనుసరించి అవసరమైన మార్పుల విషయమై నమ్మించబడినవారై ప్రస్తుత ప్రజాస్వామిక పాలిటీ నుండి ప్రెసిడెన్షియల్ ప్రజాస్వామిక విధానమునకు మార్చుకొనుట అత్యధిక రాజకీయ పార్టీల యొక్క వత్తిడిమేరకు మాత్రమే ప్రెసిడెన్షియల్ ప్రభుత్వ విధానమును ప్రత్యామ్నాయముగా చేర్చుకోగలము. అయినప్పటికి ఇది ఒక మంచి ఫలితాలను ఇచ్చే ప్రజాస్వామ్యం సాకారము చేసుకొనుటకు ప్రయత్నించు సంబందిత ప్రయత్నములు సాధికారతను సంబందిత రాజకీయ నాయకులు అడ్డుకొనుట ప్రారంభించి అడ్డుకోగలరు. ఎందుకనగా ప్రతిపాదించబడిన ప్రత్యామ్నాయ ప్రెసిడెన్షియల్ ప్రజాస్వామ్య వ్యవస్థ సంబందిత అనుబందిత కూర్చబడిన మంత్రిత్వ బెర్త్‌లు మరియు ఇతర కార్యాలయాలు మొదలగునవి అలవాటుపడి ఉంటాయి కనుక జరుగుతుంది. ఒక కొత్త వ్యవస్థ ప్రస్తుతం అనుసరించబడుతున్న అల్పమైన ఆటలలో గల పొరపాట్లు మరియు ఇతర దుష్ప్రభావముగల వాటికి ముగింపుపలుకుతుంది. ఈ యొక్క మార్పును కోరుతున్న బలము చేత భారతదేశభక్తిగల వారు మొదలగు వారు ప్రస్తుతం అమలవుతున్న రాజకీయ వ్యవస్థలో ఎంతమాత్రం ఉత్సాహం ఉండిన వారు వారి యొక్క వ్యక్తిగత అవసరాలను తీర్చుకొనుటకు మార్పును కోరుకొంటారు.

అవసరమైన మార్పులను తెచ్చుటకు గాను భారీ మొత్తంలో సంఘములోని అన్ని విభాగముల వారికి జ్ఞానము కలిగించు ప్రచార కార్యక్రమములను చేపట్టి నిజమైన ప్రజాస్వామ్య ప్రెసిడెన్షియల్ వ్యవస్థ ద్వారా నియంత్రణ మరియు సమతుల్యతలను

పాటించునట్టి వ్యవస్థ దేశానికి ఎంతో అవసరమని తెలియపరచుట. ఒక నిర్ణీతమైన నిబద్దత కలిగి ఉన్న ప్రకటన పత్రముతో ఒక నిజమైన ప్రజాస్వామిక ప్రెసిడెన్షియల్ వ్యవస్థ చేత ఒక నిర్మాణాత్మక చివరకు ఆర్గనైజేషన్ ను నిర్మించి సదరు అవసరమైన మార్పులను స్థాపించుటకు సౌకర్యములను కలిగించుట. ఒక రాజకీయ పార్టీని స్థాపించుటకు రిజిస్టర్ యు/యస్.29 ఎ, రెప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్స్ యాక్ట్, 1951, వ్యక్తిగత / కంపెనీ యొక్క డొనేషన్‌లు మినహాయించబడి, యు/యస్, 80 జిజిసి ఆఫ్ ఐ.టి యాక్ట్ మరియు యు/యస్ .80 జిజిబి ఆఫ్ ఐ.టి. యాక్ట్, క్రమంగా పాటించవలెను. దీని ద్వారా జాతీయస్థాయిలో ప్రచారము నిర్వహించుటకు కాలవలసిన నిధులను నిమిత్తం ప్రేరణ కలిగిస్తుంది.

**పూర్తి పుస్తక భాషాంతరము**

**'' ప్రెసిడెన్షియల్ డెమోక్రసీ– ది నీడ్ ఆఫ్ ది అవర్ '' ) ( పిపి 71)**

**వెబ్‌సైట్ డౌన్‌లోడ్ ద్వారా లభించును.**

## బుద్ధభగవానుడు 2500 సంవత్సరముల క్రితమే చెప్పియున్నాడు.

'' ఒక ముఖ్యమైన మంత్రి తన విధులను విస్మరిస్తే, తమ స్వలాభము లేదా లంచములను అంగీకరించితే, అది ప్రజల నిజాయితీను చాలా వేగంగా చెడగొట్టుతుంది. ప్రజలు ఒకరిని మరొక్కరు మోసం చేసుకొంటారు, ఒక బలవంతుడు బలహీనమైన వాడినిపై దౌర్జన్యం చేసి దోచుకుంటాడు, తెలివైన వాడు సాధారణ వ్యక్తిని లేదా ఐశర్యవంతుడు పేదవారిపైన అవకాశము తీసుకొంటాడు, మరియు ఇక్కడ ఎవరికి న్యాయం జరగదు, దుష్టచర్యలు పెరిగిపోయితాయి మరియు సమస్యలు ఎన్నోరెట్లు అధికమవుతాయి.

ఇలాంటి పరిస్థితులలో నిజాయితీ గల మంత్రులు ప్రజా సేవలనుండి నిష్క్రమిస్తారు, బుద్ధిమంతులు కూడా సంభవించబోయే సమస్యలకు భయపడి మాట్లాడకుంటారు, మరియు ముఖస్తుతి చేసే వారు మాత్రమే ప్రభుత్వములో మంచి స్థాయిలలో ఉంటారు, మరియు వారు ప్రజల బాధలను మంచిచెడులను ఆలోచించకుండా వారి యొక్క ఆర్థికపరమైన ఆస్తులను పెంచుకొనుటకు మాత్రమే వారి రాజకీయ అధికారములను వినియోగిస్తారు.

ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ అధికారములు ప్రభావరహితమవుతాయి, మరియు దాని యొక్క ధర్మమైన పాలసీలు చెడిపోతాయి.

అలాంటి నీతిమాలిన అధికారులు, ప్రజల ఆనందమును దొంగలించు దొంగలు, వారు దొంగల కన్నా పెద్ద దొంగలు వారు పరిపాలకులను మరియు ప్రజలను కూడా మోసం చేస్తారు తద్వారా మొత్తంగా జాతీయ సమస్యలకు కారణమవుతారు. రాజు అలాంటి మంత్రులను తొలగించివేసి మరియు వారిని శిక్షించలేడు.''

**బుద్ధుని యొక్క బోధనలు –బుక్కో దెందో క్యోకాయ్ నుండి సంగ్రహించబడినది.**

బుద్ధుని యొక్క బోధనలు నిస్సందేహంగా భారతీయ ప్రజానీకం మునుపటి అతని నిర్వానము తరువాత కూడా చాలా మంది పరిపాలకుల పై ఒక ప్రత్యేక ప్రభావం కలిగి ఉంటుంది. భారతదేశంలో ఒక కొత్త బంగారపు శకం కాలము నాటిదే అనడంలో ఆశ్చర్యం లేదు.

ఒక నిజమైన ప్రెసిడెన్షియల్ ప్రజాస్వామ్య వ్యవస్థలో క్యాబినెట్ మంత్రుల యొక్క పూర్వ చరిత్ర ట్రాక్ రికార్డుల ఆధారంగా నియామకం జరిగినపుడు ఖచ్చితంగా భారతదేశము మళ్ళీ స్వర్ణ యుగం తిరిగి పొందగలదు.